సూర్య
నేటి దినపత్రిక
శనివారం
2 డిసెంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# కృష్ణాపై పానిపట్టు యుద్ధం..!!



**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

జల జగడం ఇంకా కొలిక్కి వచ్చేటట్లు కనిపించడం లేదు."ఎద్దెం అంటే..తెద్దెం..తెద్దె అంటే ఎద్దెం.."అనే పరిస్థితికి ఆంధ్ర,తెలంగాణా రాష్ట్రాలు వచ్చాయి. 2023-24 నీటి సంవత్సరంలో ఒక కొలిక్కి వస్తుందని భావిస్తున్న అన్నదాతలకు నిరాశే మిగిలింది. ఈనేపథ్యంలో సాగర్ సీటి విడుదల విషయంలో ఆంధ్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసింది. దీంతో 30 వ తేదీన సాగర్ వంతెనపై హైడ్రామా చోటు చేసుకుంది. గత రెండు రోజులుగా కొస సాగులోన్న ఉత్కంఠ ఇంకా అలాగే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఆంధ్ర పోలీసులు మా భూబాగంలోకి వచ్చారని పేర్కొంటూ ఆంధ్ర బెటాలియన్‌పై తెలంగాణాలో కేసు నమోదు చేసినట్లు సమాచారం అందుతోంది.గత ఎనిదేళ్ళుగా సాగునీటి విషయంలో రగడ జరుగతున్న నేపథ్యంలో ఇరు రాష్ట్రాల అధికారులు వాటాల విషయంలో పట్టు సలడటం లేదు. దీంతో

మిగతా 3వ పేజీలో

**రెండు రోజులుగా సాగర్ వంతెనపై కొనసాగుతోన్న సందిగ్దత**

- మోహరించిన ఇరువర్గాల పోలీసుల
- మా భూభాగంలోకి వచ్చారని ఏపీ పోలీసులపై కేసు నమోదు
- తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు
- 2015 లో జరిగిన 66:34 నిష్పత్తి ప్రకారమే నీటి కేటాయింపు
- మాకు 50:50 నిష్పత్తిలోనే నీటిని ఇవ్వాలని తెలంగాణ పట్టు
- బచావత్ ట్రిబ్యునల్ ప్రకారమే కేటాయింపులు అంటోన్న జల సంఘం
- 9 ఏళ్ళుగా ఇదే తంతు అంటోన్న ఆంధ్ర అధికారులు
- రబీలో కూడా ఇదే పరిస్థితి ఉంటే అప్పుల్లో అన్నదాతలు







# జిల్లాలో గణనీయమైన అభివృద్ధి సాధించాం





- జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహణ
- వ్యవసాయ రంగానికి ప్రాధాన్య ఇస్తున్నాం
- భవిష్యత్తులో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధర్మాన ప్రసాదరావు వెల్లడి
- అన్ని వర్గాలకు అందుతున్న సంక్షేమ పథకాలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రభుత్వ పరిపాలనను వికేంద్రీకరణ చేసి గ్రామ స్థాయికి తీసుకెళ్ళి ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలను, కార్యక్రమాలను, ఇతర సహాయాలను అందించటం వలన వ్యవసాయంతో పాటు ఇతర రంగాల్లోను స్పష్టమైన అభివృద్ధి ఫలితాలు సాధ్యం అవుతున్నాయని, దీనికి జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో ప్రభుత్వం గణనీయంగా సాధించిన అభివృద్ధి సూచికలే నిదర్శనమని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపులు శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. శు క్రవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాలులో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపులు శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, మోపిదేవి వెంకట మిగతా 3వ పేజీలో



## నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో
# సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తాం

**మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు వెల్లడి**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు గ్రాండ్ నిర్వహిస్తామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మునిసిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్ ట్రేడ్ యూనియన్ నాయకులు మేయర్ ని సంపత్ నగర్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సెమి క్రిస్టమస్ వేడుకలు నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా నగర

మిగతా 3వ పేజీలో

## ఎయిడ్స్ పై...ప్రజలకు అవగాహన సదస్సు..!!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: ఎయిడ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో యువత క్రియాశీలకంగా పనిచేయాలని వేద నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ మామిడి మాలతీ తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎయిడ్స్ కి మందు లేదని నివారణే మార్గమన్నారు. హెచ్ ఐ వి, ఎయిడ్స్ రోగులను అంటుకున్న మాత్రాన సంభవించదం జరగదన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు వాడిన సూదులు వాడటం, రక్షణ లేని కలయిక ద్వారా మాత్రమే వస్తోందన్నారు. యువత ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎయిడ్స్ పట్ల నర్సింగ్, పారా మెడికల్ విద్యార్థులు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. అనంతరం జీఎన్ యం, విద్యార్థినులు రిబ్బన్ ఆకారంలో ఏర్పడి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది నాగరాజు.సరిత , సిందుషా.నాగలక్ష్మి పాల్గొన్నారు.

## స్వర్గీయ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ మహోత్సవం



సత్తెనపల్లి మేజర్‌న్యూస్: ముప్పాళ్ళ మండల పరిధిలోని కొండపి గ్రామంలో శనివారం సాయంత్రం యువ నేత డాక్టర్ కోడెల ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ "కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ" మరియు " ఇంటింటికి మీ కోడెల "కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు కోడెల కార్యాలయం సిబ్బంది తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నవ్యాంధ్రప్ర దేశ్ తొలి శాసనసభాపతి, పల్నాటి పులి, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాల కొనసాగింపే ధ్యేయంగా సత్తెనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన "ఇంటిం టికి మీ కోడెల " కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ళ మండలం తొండేపి గ్రామం లో స్వర్గీయ డాక్టర్ "కోడెల శివప్రసా దరావు విగ్రహావిష్కరణ" కార్యక్రమంతో పాటుగా ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు " ఇంటింటికి మీ కోడెల " కార్యక్రమం జరుగుతుందని తెలి పారు.ఈ కార్యక్రమని కి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ ఐటీడీపి, తెలుగు మహిళా, తెలుగు విద్యార్థి సభ్యులు, కార్యకర్తలు, పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# ఆంధ్రప్రదేశ్ జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెద్దకూరపాడు మండల పరిధిలోని ముస్సాపురం, పాటి బండ్ల గ్రామాల్లోని సచివాలయాలలో శుక్రవారం మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ షరీఫ్ మాట్లాడుతూ వైకాపా ప్రభు త్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ద్వారానే రాష్ట్రంలో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని మీ మీ గ్రామాల్లో కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని భవిష్యత్తులో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారని మన మందరం కలిసి జగన న్ననుగెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ప్రజలు తెలుసుకుని రాబోయే ఎన్ని కల్లో మరొకసారి జగనన్న ముఖ్యమంత్రిగా గెలిపిం చుకోవాల్సిం దిగా కోరారు. క్రమంలో ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తాపీ వర్కర్స్ యూనియన్ సమావేశం



మాచర్ల, మేజర్ న్యూస్ పట్టణంలోని స్థానిక సీపీఐ కొమెరా వీరాస్వామి భవనంలో శుక్రవారం పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాజుల చెన్నయ్య అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గాజుల చెన్నయ్య మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రతి ప్రతినెల 1వ తేదీన జరిగే సమావేశానికి విధిగా కార్మికులందరూ హాజరుకావాలని ఆయన కోరారు. మొదటి రోజున ప్రతి కార్మికుడు పనులకు వెళ్ళ కూడదని సమావేశంలో తీర్మానించినట్టు ఆయన పేర్కొన్నారు. అదే విధంగా కార్మికులందరూ యూనియన్ సభ్యత్వం పొంది ఉండాలని, సభ్యత్వం ఉన్నవారికే యూనియన్ అందించే ప్రత్యేక పథకాలు వర్తిస్తాయన్నారు. సమావేశంలో చల్లానాగేశ్వరరావు, బత్తిన వెంకటేశ్వర్లు, విష్ణుములకల అప్పారావు, బత్తిన శ్రీను, బత్తుల కోటేశ్వరరావు, వెంకటస్వామి, రామదాసు, షేక్ రంజాన్, పెద్ద శ్రీను, జానీ భాష, తిమ్మరాజు, పుల్లారావు, సుధాకర్, దాసి శ్రీను, జబ్బార్, కోటయ్య, దుర్గారావు, అంజి, సతీష్, అంకన్న, మల్లికార్జున, కోటేశ్వరరావు, విజయ్, బాలస్వామి, కృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ కి జాతీయస్థాయి గుర్తింపు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ కు నేషనల్ అసెస్మెంట్ ముస్కాన్ ప్రోగ్రామ్ క్రింద క్వాలిటీ కంట్రోల్ మీద అవార్డు అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సమన్వయ అధికారి బివి రంగారావు మాట్లాడుతూ.... సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ పల్నాడు జిల్లాలో ఎంతో అభివృద్ధి చెందిన హాస్పిటల్‌గా రూపొందుతుందని, మంచి కమిటీ సభ్యులు ఉండటంవల్ల నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నా యని కొనియాడారు. ముస్కాన్ సర్టిఫికెట్ వచ్చినందుకు సత్తెనపల్లి ఏరియా హాస్పటల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ.... చిన్నపిల్లల వార్డు, నవజాతి పిల్లల వార్డు క్వాలిటీ కంట్రోల్‌ను పరీక్షించిన కేంద్ర బృందం సంతృప్తి చెందటంతో ఈ సర్టిఫికెట్ అందజేశా రని, దానికి గాను చిన్న పిల్లల వార్డును కార్పొరేట్ స్థాయికి మించి సౌకర్యాలు కల్పించా మని, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు అంద రూ ఒక టీం వర్క్ చేయడం వల్ల ఇది సాధ్యమైందని చెప్పారు. ఎంతో క్లిష్టతరమైన ఈ సర్టిఫికెట్ అందటం ఆనందకరమని, అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక చొరవ ఉండటం మాకు అదృష్టంగా భావిస్తున్నాను తెలియజే శారు. హాస్పటల్ మెడికల్ సూపర్డెంట్ లక్ష్మణరావు మాట్లాడుతూ సత్తెనపల్లి ఏరియా హాస్పి టల్ కి ఒక అరుదైన అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని దీనికి ముఖ్య పాత్ర పోషించిన హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ కి, హాస్పటల్ డాక్టర్లు డాక్టర్ సుజాతకి, ప్రేమకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముస్కాన్ అనే కార్యక్ర మం ఎంతో కఠినతరమైన ఆంక్షలతో కూడిన సర్టిఫికెట్ అలాంటి సర్టిఫికెట్ని పల్నాడు జిల్లాలో సత్తెనపల్లికి లభించటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నా నని తెలియ జేశారు. ఈ కార్యక్రమ ంలో డాక్టర్ సుజాత, డాక్టర్ ప్రేమ, డాక్టర్ శోభారాణి, నర్సింగ్ సూపర్డెం ట్ రాధ, ఎంబీఎస్సీ కౌన్సిలర్ రంగనాయక్, స్టాఫ్ నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఏపీ భూ హక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది, సత్తెనపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ గారు డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూహక్కు చట్టం ప్రకారం రాష్ట్రంలోని రైతులు తమ భూములపై ఎటువంటి హక్కు లేకుండా పోతుంది. ఎటువంటి అర్హత అనుభవం లేని రాష్ట్ర ప్రభుత్వం చే నియమింపబడిన ల్యాండ్ టైటిల్ ఆఫీసర్ నమోదు చేసే హక్కును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల స్థిరాస్తి విషయంలో వివాదం ఏర్పడితే కక్షిదారులు సివిల్ కోర్టులను ఆశ్రయించే వారిని వివాదాలను పరిష్కరించే అధికారం కోర్టులకే ఉందని ఆయన తెలిపారు. కొత్త చట్టం ప్రకారం కోర్టులకు సంబంధం లేకుండా జిల్లా రాష్ట్రస్థాయి ట్రిబ్యునల్‌లను ఆశ్రయించాలని, న్యాయం జరగని పక్షంలో మాత్రమే హైకోర్టును వెళ్లి వెసులబాటు ఉందని కొత్త చట్టం తెలుపుతుంది. దీనివలన రైతులు ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆయన తెలిపారు. గతంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చట్టాలను పోరాడి నిర్బంధ చట్టాలను రద్దు చేయించిన చరిత్ర ఈ దేశంలో రైతులకు, ప్రజలకు ఉంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూహక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, లేని పక్షంలో ప్రజలు తగు రీతిలో ఉద్యమించి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి తుమ్మలగుంట రామకృష్ణమూర్తి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జిల్లెళ్ల పాలరాజు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



పెదకూరపాడు, మేజర్‌న్యూస్ : పెదకూరపాడు మండలానికి చెందిన మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సత్తెనపల్లి పట్టణంలో గల వడ్డవల్లి, శాలివాహన నగర్ లో మాతృశ్రీ మొల్లమాంబ వృద్ధాశ్రమంలో 30 మంది అనాథ వృద్ధులకు దుప్పట్లు అందించి మరియు ఈరోజు మొత్తం అన్నదాన కార్యక్రమం మాగులూరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ గా భావించి గత మూడు సంవత్సరాల నుండి సేవలను నిర్వహి స్తున్నామని ఇకముందు కూడాను కొనసాగిస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులుకుం చనపల్లి కిరణ్ కుమార్ మాగులూరి కృష్ణారావుకొం డవీటి ప్రసాద్ మరియు ఆశ్రమం పెద్దలు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాల దారులకు బిక్ష ఏర్పాటు...!!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్ సమాజ హితముతో పాటు కుటుంబాలు ఆధ్యాత్మికంగా బలపడేందుకు ప్రజలు దైవం కోసం ధ్యానం చేయటం శుభ పరిణామమని జై భీమ్ రావు భరత్ పార్టీ (జీబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సత్తెనపల్లి బై పాస్ రోడ్డు లో వెన్నా అంజిరెడ్డి స్వామి గృహంలో వివిధ మాల దారులకు ఏర్పాటు చేసిన "భిక్ష" కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నియమ నిబంధనలతో సుమారు నలభై రోజుల పాటు కఠిన దీక్ష భూని దేవున్ని ఆరాధిస్తున్నారని పేర్కొన్నారు. వివిధ మాల దారుల కుటుంబాల్లో ఎల్లప్పుడూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో మా వంతుగా అయ్యప్ప మాల దారులకు ఉదయం "భిక్ష" ఏర్పాటు చేశామని తెలిపారు. జై భీమ్ రావు భారత్ పార్టీ (జేబీపీ) బాధ్యులు జొన్నలగడ్డ విజయ్ కుమార్ ఉదయం భిక్ష ఏర్పాటు చేయటం పై పలువురు అయ్యప్ప మాల దారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాంతగి సుధాకర్ రావు, నాయకులు మహంకాళి వెంకట్రావ్, జడ కమల్ కుమార్, మాలపాటి దేవరాజ్, దాసరి వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు దేవినేని దస్తగిరి రావు, అనుమోలు జయరామ్, బత్తిన శ్రీనివాస్ బాబు, దివ్వెల శ్రీనివాసరావు, ఈ.ఏడుకొండలు చావా బాబురావు పాల్గొన్నారు.

# పీసపాడు గ్రామంలో...వేసెక్టమి పక్షోత్సవ ప్రదర్శన



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: వేసెక్టమీ పక్షోత్సవాలు పురస్కరించుకొని పల్నాడు జిల్లా, క్రోసూరు మండలం, పీసపాడు గ్రామంలో పంచాయతీ ఆఫీస్ నుండి మెయిన్ బజార్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కోత కుట్టులేని శస్త్ర చికిత్స వేసెక్టమి , కుటుంబ నియంత్రణ పాటించండి-పురుషులు వెసెక్టమి ఆపరేషన్ చేయించుకోండి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మహమ్మద్ షాద్ మాట్లాడుతూ వేసెక్టమి మగవారికి సురక్షతమైన కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స అని మహిళలకు చేసే కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స కన్నా మగవారికి చేసే కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చాలా సులభమైనది సురక్షితమైనది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ... కుటుంబ నియంత్రణలో భర్త సహకారం బాగున్నప్పుడే ఆరోగ్యవంతమైన తల్లిని, ఆరోగ్యవంతమైన బిడ్డను పొందగలరు అని పేర్కొన్నారు. ప్రభుత్వం వారు వా సెక్టమి ఆపరేషన్ చేయించుకున్న వారికి 1450 రూపాయలు ప్రోత్సాహకరంగా చెల్లిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్ షాద్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, ఆరోగ్య కార్యకర్త పి. రాజేశ్వరి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు రజని, హెల్త్ అసిస్టెంట్ ప్రహ్లాద్, 104 సిబ్బంది రత్న కుమారి, జానీ పాల్గొన్నారు.

# కృష్ణాపై 'పానిపట్టు' యుద్ధం..!!



(మొదటి పేజీ తరువాయి)

కేటాయింపులు మృగ్యంగా మారాయి. 2015 బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం 66:34 నిష్పత్తి ప్రకారమే నీటి కేటాయింపులు ఉండాలని ఆంధ్ర పట్టు పడుతున్న గా ఎప్పటి నిర్ణయాలు అప్పుడే నంటూ 50:50 నిష్పత్తి ప్రకారం నీటి కేటాయింపులు ఉండాలని తెలంగాణా అధికారులు పట్టు పడుతున్నారు. దీంతో గత 9త్మిది ఏళ్ళుగా నీటి కేటాయింపుల విషయంలో సమావేశాలు జరుగుతున్నప్పటికీ తెలంగాణా అడ్డుపడుతునే ఉంది.ఇరు రాష్ట్రాలు ఏకతాటిపై రాలేక పోతున్నాయి. దీంతో కృష్ణా నీటి కేటాయింపుల కోసం ఏర్పాటు చేసిన బోర్డుకు తలనొప్పిగా మారింది. గతంలో నిర్ణయించిన ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని ఇప్పుడు మార్చాలంటే కుదరదని బోర్డు అనేక మార్లు స్పష్టం చేసినప్పటికీ తెలంగానా పట్టు విడవడంలేదు. దీంతో తెలంగాణా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సమావేశం నుంచి వెళ్ళి పోయినట్లు సమాచారం ఉంది. ఇదిలా వుండగా, వీ ఏడాది తీవ్ర వర్షాభావం కారణంగా సాగునీటి సంగతి ఎలా ఉన్నా తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని గత కొంత కాలంగా ప్రభుత్వం కృష్ణా బోర్డును అడుగుతోంది.

**ఆర్ఎంసి సూచనను పట్టించుకోని తెలంగాణా:**

వాటాల విషయంలో ఇరు రాష్ట్రాలు పట్టించుకోక పోవడంతో కృష్ణా జలాల్లో నీటి వినియోగించుకునేంచుకునే క్రమంలో కేంద్రం రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేసింది.రెండు రాష్ట్రాలజలవనరుల శాఖ ఛీఫ్ ఇంజనీర్‌తో పాటుగా జెన్‌కో ఉన్నతాధికారులను కూడా సభ్యులుగా చేర్చి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ విషయంలో అనేక మార్లు రెండు రాష్ట్రాల అధికారులతో సమావేశం అయినప్పటికీ వాటాల విషయంలో తెలంగాణా 50:50 నిష్పత్తి ప్రకారమే కేటాయింపులు ఉండాలని భీష్మించింది. రాష్ట్ర విభజన అనంతరం బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం ప్రాజెక్టులు, ఆయకట్టు ప్రాతిపదికన ఇరు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం మార్చటం సాధ్యం కాదని ఏపి వాదిస్తోంది. 2015లో కేంద్ర జలశక్తి ముందు జరిగిన ఒప్పందాల ప్రకారం ఆంధ్రకు 66,తెలంగాణాకు 34 నిష్పత్తి ప్రకారం వాటాలను నిర్ణయిస్తే కావాలనే తెలంగాణా ఈ ఒప్పందాలను వ్యతిరేకిస్తుందని ఆంధ్ర అధికారులు వాదిస్తున్నారు. కాగా, ట్రిబ్యునల్ నిర్ణయించిన ప్రకారం ఏపికి 512.04 టిఎంసీలు, తెలంగాణాకు 298.96 టిఎంసీలను కేటాయించింది.

**విభజన సమయంలోనే నీటి కేటాయింపులు జరిగాయి:**

రాష్ట్రాల విభజన సమయంలోనే నీటి కేటాయింపులు జరిగాయని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. బప్పంలన్ని ఉల్లఘించాలని చూస్తే ఆంధ్ర ప్రదేశ్ ఊరుకోదన్నారు. నీటి కేటాయింపుల విషయంలో మన వాటాను తీసుకుంటే త్రిపక్షాలకు దాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారు. ఈమేరకు కేటాయింపుల విషయాన్ని డెమో రూపంలో అంబటి వివరించారు.దీనిని రాద్ధాంతం చేసి రాజకీయ పబ్బం గడుకోవాలని చూస్తున్నారని మంత్రి అంబటి ఆరోపించారు.

**ఆంధ్ర పోలీసులపై తెలంగాణాలో కేసు నమోదు..?**

నాగార్జున సాగర్ ప్రాజెక్టుపై 30 వతేదీన జరిగిన ఆంధ్ర పోలీసులు చేసిన చర్యలను తప్పుపట్టడమే కాకుండా మా పరిధిలోకి వచ్చారని ఆంధ్ర పోలీస్ బెటాలియన్‌పై తెలంగానా పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం అందులోంది.ఇదిలావుండగా సమస్య జఠిలంగటా మారుతుందని భావించిన కేంద్రం చర్యలు తీసుకొంటోంది. ఆంధ్ర విదుదలచేసిన నీటిని వెంటనే ఆపివేయాలని సూచించినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఇద్దరి సమక్షంలో సమావేశాన్ని నిర్వహించిన సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామని కృష్ణాబోర్డు తెలిపినట్లు సమాచారం.

## నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పాలక సంస్థ ఆధ్వర్యంలో సెమి క్రిస్టమస్ వేడుకలను నిర్వహిస్తున్నారని, అలాగే ఈ సంవత్సరం కూడా క్రిస్టమస్ వేడుకలను నిర్వహించాలని మేయర్‌ను కోరగా స్పందించిన మేయర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సెమి క్రిస్టమస్ వేడుకలు గ్రాండ్ గా నిర్వహిస్తామన్నారు. ప్రతి సంవత్సరం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి, రంజాన్, క్రిస్టమస్ వేడుకలను నిర్వహిస్తున్నామని, అదే తరహాలో ఈ సంవత్సరం కూడ నిర్వహిస్తామన్నారు. యూనియన్ నాయకులు, కార్మికులు తేదీ ఖరారు చేసినట్లైతే, సదరు తేదీన సెమి క్రిస్టమస్ వేడుకలు నిర్వహించుట జరుగుతుందన్నారు. సదరు కార్యక్రమంలో కార్పొరేటర్ బూసి రాజలత, యూనియన్ నాయకులు ఈదులమూడి మధుబాబు, శాంసన్, నరేష్, విలియమ్స్, కుమారి, ఎస్తేర్,పూజిత ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బిఎల్వోలు ఏ రోజు క్లెయిమ్స్ ఆ రోజే పరిష్కరించాలి

**స్పష్టం చేసిన కమిషనర్ కీర్తి చేకూరి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

బిఎల్ఓలు తమకు రోజువారీ అందే క్లైమ్స్ ఏరోజుకారోజే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పెండింగ్ క్లైమ్స్ 2 రోజుల్లో పరిష్కరించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏఈఆర్ఓలు, సూపర్వైజరి అధికారులు, బిఎల్ఓలతో ఎన్నికల విధులు, శని, ఆదివారాల్లో జరిగే స్పెషల్ క్యాంపెయిన్ డేస్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా బిఎల్ఓలు తమకు క్షేత్ర స్థాయిలో అందే వివిధ ఫారాలను ఏరోజుకారోజు పరిష్కారం చేయాలని, క్లైమ్స్ పై ఎన్నికల విభాగం రోజువారీ నివేదిక ఇవ్వాలని సూపరిండెంట్లను ఆదేశించారు. ఇప్పటికి ఏమైనా పెండింగ్ ఉంటే వాటిని 2 రోజుల్లో క్లియర్ చేయాలని ఆదేశించారు. జనవరి 5 న వచ్చే తుది



జాబితాలో ఏవిధమైన తప్పులు లేకుండా చూడడానికి ఇదే చివరి అవకాశమని, బిఎల్ఓలు తమకు కేటాయించిన ఓటర్ల లిస్టు భాధ్యత తీసుకోవాలన్నారు. ప్రధానంగా నూతన ఓట్ల దరఖాస్తులను మరింత అప్రమత్తంగా పరిశీలన చేయాలని, అవసరమైతే సూపర్వైజరి అధికారులను క్షేత్ర స్థాయి పరిశీలనకు తీసుకెళ్లాలన్నారు. రాజకీయ పార్టీల నుండి అందిన ఫిర్యాదులని బిఎల్ఓ రిమార్క్స్ ద్వారా పరిష్కారం చేయాలన్నారు. అలాగే ఒకే డోర్ నంబర్ లో 10 కంటే ఎక్కువ ఓట్లు ఉంటే వాటిని సూపర్వైజరి అధికారులు తనిఖీ చేసి ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శని,ఆదివారాల్లో జరిగే స్పెషల్ క్యాంపెయిన్ డేస్ ల్లో బిఎల్ఓలు విధిగా ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ బూత్ ల్లోనే అన్ని రకాల ఫారాలతో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బిఎల్ఓలు తప్పనిసరిగా బిఎల్ఓ రిజిస్టర్, ఓటర్ల లిస్టు కల్గి ఉండాలని తెలిపారు. అలాగే ఎన్నికల విధుల్లో ఎక్కడా కూడా వాలంటీర్లు ఇన్వాల్వ్ చేయకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో పశ్చిమ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివ జ్యోతి, ఏఈఆర్ఓలు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, వెంకట కృష్ణయ్య, ప్రదీప్ కుమార్, కోటయ్య, మాస్టర్ ట్రైనర్లు వై.హరిహరనాధ్, శ్రీకాంత్, సూపరిండెంట్లు సాంబశివరావు, పద్మ, ప్రసాద్ పాల్గొన్నారు.

# జిల్లాలో గణనీయమైన అభివృద్ధి సాధించాం

(మొదటి పేజీ తరువాయి)

రమణ రావు, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనరు కీర్తి చేకూరి, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, కేఎస్ లక్ష్మణ రావు, శాసన సభ్యులు మద్దాళి గిరిధర్, అన్నబత్తుని శివకుమార్, కిలారి వెంకట రోశయ్య పాల్గొన్నారు. సమావేశంలో వ్యవసాయ రంగం, అనుబంధ రంగాలు, మార్కెటింగ్, త్రాగునీరు, ఇరిగేషన్, హౌసింగ్, ఉపాధి హామీ పథకం పనులు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, విద్యా, ఆరోగ్యం, జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం తదితర అంశాలపై చర్చించటం జరిగింది. జిల్లాలో ప్రయాణానికి ఇబ్బందికరంగా ఉన్న రోడ్లుకు మరమ్మతుల నిర్వహణకు సంబంధిత శాఖ అధికారులు ప్రతిపాదనలు అందిస్తే జిల్లా కలెక్టర్ తో చర్చించి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని ప్రజా ప్రతినిధులు తెలిపారు తెనాలి మంగళగిరి రోడ్డు తెనాలి వీఎస్ఆర్ కళాశాల నుంచి ఆటోనగర్ ఉన్న రాష్ట్ర హైవే మరమ్మత్తు పనులకు అవసరమైన నిధులను ఎంపి ఫండ్స్ ద్వారా అందిస్తామని వెంటనే మరమ్మత్తు పనులు నిర్వహించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ గుంటూరు నగరం ఎక్స్ టెన్షన్ ఏరియాల్లో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా పైపులైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అడవితక్కెళ్ళ పాడులో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంజనీర్లు ఎంబుక్‌లు రికార్డు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ పేదలందరికి ఇళ్ళ పథకంలో రెండవ ఫేజ్ లో ఇళ్ళు మంజూరు చేయనున్న లే అవుట్లలోనూ మౌలిక సౌకర్యాల అభివృద్ధి పనులు చేయాలని కోరారు. నాడు నేడు ఫేజ్2లో పాఠశాలల్లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. సభ్యులు తెలిపిన అంశాలపై జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులందరికీ పంట రుణాలు మంజూరు అయ్యేలా బ్యాంకర్లతో నిరంతరం సమీక్షిస్తున్నామని, ప్రతి బ్యాంకుకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు అజెండాకు సంబంధించిన చర్చ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపులు శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రబీలో నీటి అవసరం తక్కువగా వున్న పంటలను సాగు చేసుకునేలా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కరువు మండలాలు ప్రకటించడానికి కొన్ని సాంకేతిక కారణాల వల్ల సాధ్యం కావడం లేదని , ఆశించిన స్థాయిలో దిగుబడి రాక నష్టపడిన రైతులను ప్రభుత్వం తరపున సహాయం అందించే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. దేశ చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎప్పుడు లేని విధంగా రాష్ట్రంలో రెవిన్యూ శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టి వివిధ కారణాల వల్ల అనుభవదారులుగా వున్న భూ యజమానులకు పూర్తి స్థాయిలో భూ హక్కులు కల్పిస్తూ ఉపశమనం కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు నీటి శుద్ధి నిర్వహణపై సమగ్ర ప్రణాళికతో పాటు, సంబంధిత శాఖలకు శిక్షణ అందించాలని సంబంధిత శాఖల మంత్రులను కోరుతూ లేఖలు అందిస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు అందించేందుకు జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయి లోని ఉద్యోగులతో నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన సూచనలు , సలహాలు అందించాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మకమైన కార్యక్రమాలు, పథకాల వలన జాతీయ స్థాయిలో వివిధ సూచికలపై కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న ర్యాంకింగ్‌లో మెరుగైన ర్యాంకులు సాధించడం జరుగుతుం దన్నారు. సమావేశం అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపులు శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ ప్రధాన జిల్లా కావటం వలన రానున్న సీజన్లో వ్యవసాయనికి చేపట్టాల్సిన చర్యలు, గత కాలంలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో వివిధ శాఖలు చేపట్టిన చర్యలపై సమావేశంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో సుదీర్ఘంగా చర్చించటం జరిగిందన్నారు. వైద్య ఆరోగ్యానికి సంబంధించి నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా జరిగిందన్నారు. వైద్యారోగ్యశాఖతో పాటు, ఇతర శాఖలు ప్రజాప్రతినిధులు, ప్రజాసేవకులు, వాలంటీర్లను సమన్వయం చేసుకుంటూ నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలకు ప్రస్తుత నాణ్యతా ప్రమాణాల ప్రకారం త్రాగు నీరు సరఫరా పై సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించటం జరిగింద న్నారు. సాగునీరు ప్రాజెక్టుల క్రింద అప్పట్లో ఇరిగేషన్ కెనాల్స్ మాత్రమే ఏర్పాటు చేశారని, డ్రైనేజ్ కెనాల్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయలేదన్నారు. ప్రస్తుతం జనాభా పెరగటం వలన వారు వినియోగించిన నీరు సాగునీటి కాలువల్లో కలవటం వలన త్రాగునీరు కలుషితం అవుతుందని ప్రజా ప్రతినిదులు ఆవేదన వ్యక్తం చేశారని, ప్రజలకు పరిశుద్ధమైన త్రాగునీరు అందించేందుకు త్రాగునీరు సరఫరాతో సంబంధం ఉన్న ఆర్ డబ్ల్యు ఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్, పంచాయితీ రాజ్ ల సమన్వయంతో దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించి నిధుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రభు త్వానికి ప్రతిపాదనలు అందించాలని సమావేశంలో నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగిన రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సంబంధిత శాఖలతో ప్రతిపాదనలు సిద్ధం చేసేలా చర్యలు తీసుకోనున్నామన్నారు. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన వ్యవస్థలకు పూర్తి స్థాయిలో ఉద్యోగులను నియమించటంతో పాటు అవసరమైన ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు ఇప్పటికే 80శాతం పూర్తి చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అనేక ప్రతిష్టాత్మక మైన కార్యక్రమాలు, పథకాల వల్ల జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి సూచికలపై కేటాయించే ర్యాంకులలో గతం కంటే మెరుగైన స్థానం సాధించడం జరుగుతుం దన్నారు. రాష్ట్రంలో 2014-19లో రాష్ట్రంలో 16వ ర్యాంకులో ఉంటే 2019 - 23లో నాల్గవ ర్యాంకులో ఉందన్నారు. రాష్ట్రంలో జీవన ప్రమాణాల పెరుగుదలకు సూచిక అయిన పర్ క్యాపిటల్ ఇన్కం గతంలో 17 ర్యాంకులో ఉంటే ప్రస్తుతం తొమ్మిదవ ర్యాంకులో ఉందన్నారు. ఇండస్ట్రీయల్ గ్రోత్‌కు సంబంధించి గత ప్రభుత్వంలో 3.2 శాతం ఉంటే ప్రస్తుతం 10.5 శాతం అంటే మూడు రెట్లు ఎక్కువగా ఉందన్నారు. వ్యవసాయ అభివృద్దిలో టీడీపీ హయాంలో -6.5 శాతం ఉంటే, ప్రస్తుత ప్రభుత్వంలో o5.56 శాతం లో ఉందన్నారు. సమావేశంలో డిఆర్ఓ కే. చంద్ర శేఖర రావు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే. స్వాతి, డిసిఎంఎస్ఎస్ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి,గుంటూరు ఆర్డీఓ పి. శ్రీఖర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, Mohammed zeelani(old-name) s/o Mohammed abdullah. D.no.17-8-34, murthy mahal road, ponnur mandal, guntur dist.ap. Ihave changed my name to mohammed jilani(new name) here after my name is known as Mohammed jilani (newname)

# ఓటమి భయంతో టిడిపి ఓట్లు తొలగిస్తున్న ఎమ్మెల్యే బొల్లా

**అధికారిని ప్రశ్నిస్తే కులాన్ని ఆపాదించడం దుర్మార్గం - 6000 ఓట్లు తొలగించేందుకు నోటీసులు**

**రాజకీయ లబ్ధి కోసం వైసిపి హైడ్రామా - పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు**



వినుకొండ మేజర్‌న్యూస్: ఓటమి భయంతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు బిఎల్‌ఓ లను, ఎన్నికల అధికారులను ఒత్తిళ్లకు గురిచేసి టిడిపి సానుభూతి పరుల ఓట్లను తొలగిస్తున్నా రని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాల యంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బి ఎల్‌వోలను, అధికారులను తన ఇంటికి, కళ్యాణ మండపానికి పిలిపించుకొని తమకు అనుకూలంగా పనిచేయకపోతే బదిలీ చేయిస్తానని బెదిరిస్తూ టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించి, దొంగ ఓట్లు చేర్చేందుకు పాల్పడుతు న్నారని విమర్శించారు. నియోజకవర్గం లోని ఆయా గ్రామాల్లో స్థానికంగా నివా సముంటున్న సుమారు 6000 మందికి ఓట్లు తొలగించేందుకు నోటీసులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. తాము పక్కా ఆధారాలతో పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటిని కలిసి ఫిర్యాదు కూడా చేయడం జరిగిందన్నారు. డబల్ ఎంట్రీలు, దొంగ ఓట్లు ఓట్ల జాబితాలో నుంచి తొలగించాలని ఫారం-7 ద్వారా మూడు నెలల క్రితం దరఖాస్తులు చేసిన బిఎల్వోలు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. స్థానికంగా ఉంటున్న టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించే దుకు వైసిపి నాయకులు ఫారం-7 దరఖాస్తు చేస్తే విచారణ లేకుండానే వెంటనే తొలగించడం చట్ట విరుద్ధం కాదా అని ప్రశ్నించారు. ఒక వ్యక్తి ఓట్ల తొలగింపుకు 5 దరఖాస్తులు మించి పెట్టకూడదని నిబంధన ఉన్నప్పటికీ వైసీపీ నాయకులు వందల సంఖ్యలో ఫారం-7 దరఖాస్తు చేస్తుంటే చర్యలు తీసుకోకుండా అధికారులు వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని స్పష్టం చేశారు.బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో సర్పంచ్ మైలా చిన్న వీరయ్య వ్యక్తి పేరు పై 350 ఓట్లు తొలగించేందుకు ఫారం -7 దరఖాస్తు చేశారని ఆధారాలతో వివరించారు. శావల్యాపురం మండలం అనేక గ్రామాల్లో టిడిపి సానుభూతి పరుల ఓట్లు తొలగించేందుకు నోటీసులు ఇవ్వడంపై తాము తాసిల్దార్ ను ప్రశ్నిం చడం జరిగిందన్నారు.ఓట్ల తొలగింపు పై అధికారిని నిలదీస్తే ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, వైసిపి నాయకులు అధికారులకు కూడా కులాన్ని ఆపాదిం చడం దుర్మార్గమైన చర్య అన్నారు. విలేకరుల స్థలాల విష యంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కపట ప్రేమను వల్లించడం మోసపూ రితమన్నారు. ఒక వైపు ఇళ్ల స్థలాలు ఇస్తానని విలేకరులకు చెబుతూనే.. మరోవైపు పని చేయకండి అంటూ అధికారులకు ఒత్తిడి తెస్తూ.. మీడియా ప్రతినిధులు కోర్టు వివాదంలో ఉన్న వ్యక్తితో రాజీ చేసుకుంటే ఇళ్ల స్థలాలు ఇవ్వడం ఇష్టం లేని ఎమ్మెల్యే అతనిపై కేసులు బనాయించి పోలీసులతో కొట్టించి జైల్లో పెట్టించడం చూస్తే విలేకరుల స్థలాలను ఏ స్థాయిలో అడ్డు కుంటూ కపట ప్రేమను చూపిస్తున్నావో అందరికీ అర్థమవుతుందనీ విమర్శిం చారు. నీ 175 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాపై లోకాయుక్తలో కేసు వేశాడని వెంకటేశ్వర్లపై కక్ష సాధింపుతో కేసు బనాయించి జైలు పాలు చేసి నీ స్వార్థం కోసం విలేకరుల స్థలాలు అడ్డు కున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఇకనైనా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన స్వార్థపు నీచ రాజకీయాలు మాను కోవాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో పటాన్ అయుబీ నాయక్ ఖాన్, పెమ్మసాని నాగేశ్వరరావు, మీసాల మురళీకృష్ణ యాదవ్, హనుమా నాయక్,లు పాల్గొన్నారు.

## వన సమారాధన ప్రజల సమైక్యతకు చిహ్నం

**ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఆలపాటి పద్మావతి**



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని బంగారు షాపుల బజారులో ఉన్న శ్రీ సీతారామస్వామి దేవస్థానం కమిటీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆలపాటి పద్మావతి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఓగేరు వాగు ఒడ్డున ఉన్న ఆలయ మండపం వద్ద వన సమారాధన కార్యక్రమం జరిగినది. ముందుగా స్వామి వారికి ఆలయంలో ప్రధాన అర్చకులు మాధవ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను మేళ తాళాలతో పురవీధుల గుండా ఓగేరు వాగు ఒడ్డున ఉన్న మండపం వరకు తెచ్చారు. ఒడ్డున ఉన్న మండపంలో దేవుని విగ్రహాలను ఉంచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహిళలు భక్తులు మొక్కలకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు పలు రకాల ఆటల పోటీలను ఆలయ కమిటీ వారు నిర్వహించి విజేతులైన వారికి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆలపాటి పద్మావతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ ఆలపాటి పద్మావతి తో పాటు కమిటీ సభ్యులు నాగలక్ష్మి, నాయుడు నాగరాణి, లక్ష్మీ ప్రసన్న, బొంతా విజయ శిరీష, గీతా భవాని, బికినీ బాయ్, అంజనాదేవి, ఆలపాటి వెంకట్రావు, నాయుడు శివకుమార్, అడ్డగాళ్ల చలపతిరావు, బొంతా భగత్‌సింగ్, సురేష్‌కుమార్, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, భక్తులు పాల్గొ న్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నాగార్జునసాగర్ కుడికాలువ రెండు గేటులు నుండి కొనసాగుతున్న నీరు విడుదల

**ఇరు రాష్ట్రాల భారీ పోలీస్ భద్రతా దళాల మధ్య నాగార్జునసాగర్ డ్యాం**



విజయపురిసౌత్, మేజర్ న్యూస్: నాగార్జునసాగర్ డ్యాం మీద ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీసు భద్రతా బలగాలు నిన్న రాత్రి నుండి డ్యాంకు ఇరువైపులా మోహరించి ఉన్నాయి. కుడి కాలవ నుంచి రెండు గేట్ల ద్వారా 3500 క్యూసెక్కుల నీటిని ఆంధ్ర ప్రదేశ్‌లోకి విడుదల చేయడం కొనసాగుతుంది. 500 మంది సాయుధ బలగాలతో సాగర్ డ్యాం పైకి ఏపీ పోలీసులు వచ్చారంటూ తెలంగాణ పోలీసులు ఫిర్యాదు.

తెలంగాణ భూభాగంలోకి దౌర్జన్యంగా వచ్చారని ఫిర్యాదు చేసిన తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ నాగార్జునసాగర్ విజయపురి టౌన్ పిఎస్ లో కేసు నమోదు. కుడి కాల్వ ఐదవ గేటు నుంచి ఏపీకి నీళ్లు కృష్ణ బోర్డ్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నీటిని వదిలారంటూ, ప్రధాన డ్యామ్‌లోని 13 నుంచి 26 గేట్లు వరకు ఆస్తులు ధ్వంసానికి పాల్పడ్డారంటూ ఫిర్యాదు. తెలంగాణ పోలీసులు ఫిర్యాదు 447, 427 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## లోకేశ్ ప్రజాదరణకు యువగళం జనసందోహమే నిదర్శనం: ప్రత్తిపాటి

**పిఠాపురం నియోజకవర్గంలో యువగళం ఏర్పాట్లపై ప్రత్తిపాటి సమీక్ష**



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: వైకాపా కుట్రల్ని ఛేదించుకుని దిగ్విజయంగా సాగిపోతున్న యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి వస్తోన్న స్పందన, అభిమానాలే తెలుగుదేశం పార్టీ, లోకేశ్‌కు ఉన్న ప్రజాదరణకు నిదర్శనమని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలో శనివారం నుంచి జరగనున్న తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ఏర్పాట్లపై ఆ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులతో జోన్-2 ఇన్‌ఛార్జిగా సమీక్షించారు ప్రత్తిపాటి. పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తితో కలిసి పిఠాపురం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. భేటీలు, సమీక్షలు, మాటామంతీ కార్యక్రమాల ఏర్పాట్లపై ప్రత్తిపాటి పలు సూచనలు చేశారు. తెదేపా, జనసేన శ్రేణులు సమన్వయంతో వ్యవహరించాలని సూచిం చారు. తెదేపా, జనసేన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాదయాత్రలో పెద్దఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబరు 2న పిఠాపురం మండలం చిత్రాడ గ్రామానికి పాదయాత్ర చేరుకుంటు ందన్నారు. అక్కడి నుంచి పిఠాపురం మీదుగా నవఖండ్రవాడ, కొత్తపల్లి మండలం కొండెవరం, కొత్తపల్లి మీదుగా ఉప్పాడ చేరుకుంటుందన్నారు. శనివారం సాయంత్రం 5 గంటలకు ఉప్పాడ ప్రధాన కూడలిలో లోకేశ్ బహిరంగ సభ ఉంటుందన్నారు. అనంతరం ఉప్పాడలో బహిరంగసభ జరిగే ప్రాంతాన్ని తెదేపా నేతలతో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. అనంతం మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి ప్రభుత్వం మారాక వైకాపా నాయకులు, వారికి తొత్తులుగా మారిన కొందరు అధికారులపై పెట్టే కేసుల్ని ఎదుర్కోవడానికి వారి జీవితకాలాలు కూడా సరిపోవని హెచ్చరించారు. పరిస్థితులు గమనించుకుని ఇకనైనా ఎవరి హద్దుల్లో వారుంటే మేలని, లేదంటే తర్వాత వాళ్లను ఎవ్వరూ కాపాడలేరని హితబోధ చేశారు. రాబోయే తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం అభివృద్ధి - సంక్షేమంతో పాటు వైకాపా, కొందరు అధికారుల అయిదేళ్లుగా చేసిన ప్రతి దానికి రిటర్న్‌గిఫ్ట్‌లు తప్పకుండా అందించే కార్యక్రమం ఉంటుందన్నారు.

## ముగిసిన నాగార్జునసాగర్ వివాదం

విజయపురిసౌత్, మేజర్ న్యూస్: నాగార్జునసాగర్ నీటి జలాల కేటాయింపులో రెండు రాష్ట్రాల మధ్య వివాదం ఏర్పడి గత రెండు రోజుల నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ భారీ పోలీస్ భద్రతా బలగాల మోహరించిన విషయం తెలిసిందే.

ఈ పరిస్థితుల మధ్య ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ ఆంధ్రప్రదేశ్ పోలీస్ బలగాల ఇరువురి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ కుడి కాలవ నుంచి నీటిని ఆంధ్రప్రదేశ్‌లోకి విడుదల చేశారు.

ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీసుల మధ్య నాగార్జున సాగర్ విషయంలో నెలకొన్న వివాదం ముగిసింది. ఈ వివాదంపై కేంద్ర హోంశాఖ ఏపీ, తెలంగాణ సి ఎస్ లు, డీజీపీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. సాగర్ డ్యాంపై యథాతథస్థితి కొనసాగించాలి. తాత్కాలికంగ సి ఆర్ పి ఎఫ్ పర్య వేక్షణలో ఉంటుంది అని కేంద్రం ప్రతిపాదించింది. ఇందుకు ఇరు ప్రభుత్వాలు అంగీకరించాయి.



## ఎమ్మెల్సీ ఇందుకూరి పాదయాత్రకు ఘన స్వాగతం

చిలకలూరిపేట, మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని దృఢమైన సంకల్పముతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు విజయనగరం జిల్లా నుండి తిరుమల తిరుపతికి 43 రోజుల పాటు చేస్తున్న 820 కి.మీ.ల జయహో జగనన్న పాదయాత్ర శుక్రవారం చిలకలూరిపేటకు చేరింది. వారికి వైఎస్సార్సీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. వీరికి యువనేత విడదల గోపీనాథ్ సంఘీభావం తెలిపారు.

ఈ పాదయాత్రలో యువనేత విడదల గోపీనాథ్ తో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్ ,మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణ అధ్యక్షులు పట్టాన్ తలహాఖాన్, విడదల కమలేంద్ర, నాదెండ్ల జెడ్పీటీసీ కట్రగడ్డ మస్తాన్ రావు, ఎంపిపి దేవినేని శంకర్‌రావు, చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు వేమలయ్య, మాజీ యార్డ్ వైస్ చైర్మన్ చిరుమమిళ్ల కోటి రెడ్డి, కెళ్ళంపల్లి సుందర్ రావు ,మైనారిటీ సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి ,పెడవల్లి చిన్న బాబు, జేసీఎస్ కన్వీనర్లు తోట బ్రహ్మస్వాములు , చింతారావు గారు, మద్దిరాల రామారావు, యడవల్లి శ్రీను, దండా నాగేశ్వరావు, కక్కెర శ్రీను, సైదావలి, మోషే తదితరులు వున్నారు..

# వైకాపా అక్రమ గ్రావెల్ తవ్వకానికి మరో యువకుడు బలి : ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్



పొన్నూరు మేజర్ న్యూస్ : వైకాపా ప్రభుత్వంలో జరుగుతున్న అక్రమ క్వారీ కారణంగా ఓ నిండు ప్రాణం బలయిందని మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ దుయ్యబట్టారు చేబ్రోలు మండలం, సుద్దపల్లి గ్రామంలో అధికార వైకాపా పార్టీ అక్రమ గ్రావెల్ తవ్వకానికి అదే గ్రామానికి చెందిన తోట మహేష్ అనే యువకుడు నిన్న సాయంత్రం క్వారీ గుంతలో పడి దుర్మరణం చెం దినారు. నిన్న తోట మహేష్ క్వారీ గుంతలో పడి శుక్రవారం వరకు అతని ఆచూకీ తెలియక అతని కుటుంబ సభ్యులు పడిన ఆవేదన నన్ను ఎంతగానో కలచి వేసిందని నరేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. తోట మహేష్ మృతికి విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం తెలియ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ గ్రావెల్ తవ్వకాలకు పాల్పడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని తీవ్రస్థా యిలో మండిపడ్డారు. అక్రమ మైనింగ్ తవ్వకాలను నియంత్రించాలని ఎన్నోసార్లు తమ ఆందోళన చేశామని అయినా నాయకులు ప్రభుత్వ అధికా రులు స్పందించలేదని ఈ సందర్భంగా తెలియ జేశారు. గతంలో కూడా సుద్ధపల్లి క్వారీలో ఇలాంటి ఘటనలు జరిగి ముగ్గురు ప్రాణాలను కోల్పోయారని అయినప్పటికీ అధికారం పార్టీ కానీ అధికారులకు కానీ చలనం లేదని అధికారులే కనుక నియమ నిబంధనలు పాటించి ఉంటే ఇలాంటి ఘటనలు జరిగేవి కాదని తెలియజేస్తూ అధికారులు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు.

# కాలుష్యరహిత బాటరీ ద్విచక్ర వాహనాలు పర్యావరణానికి ఎంతో మేలు



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక అమరావతి రోడ్ బ్రహ్మంగారి గుడి ఎదు రుగా కేంద్ర ప్రభుత్వ ప్రోత్సా హంతో మహిళా సాధికారిక అంకుర సంస్థ ద్వారా అనం త మొబిలిటీ ఎల్.ఎల్.పీ. సంస్థ షోరూమ్ లో శుక్రవా రం నిర్వహించిన సదస్సులో గుంటూరు పట్టణంలో కాలు ష్య రహితమైన, పర్యావ ర ణాన్ని పరిరక్షించే ఎలెక్ట్రికల్, బాటరీ ద్విచక్ర వాహనాల పై అవగాహన కల్పించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చెరుకుపల్లి ప్రశాంతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలలో పూర్తిగా మహిళలచే నిర్వహింపబడుతున్న షోరూంలలో వివిధ రకములైన (మల్టీ బ్రాండ్) ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనములు అంది స్తున్నట్లు ఆమె తెలిపారు. పెట్రోల్ లేకుండా పర్యా వణ కాలుష్యం, శబ్ద కాలుష్యం లేకుండా చిన్న, మధ్య తరగతి వారికి అం దుబాటు ధరల్లో ఉంటా యన్నారు. మహిళలకు ప్రత్యేక డిస్కౌంట్ ఉంటుందని చెరుకుపల్లి ప్రశాంతి తెలిపారు.

# శనివారం గుంటూరు జిల్లా సంగీత కళాకారుల సంఘు12వ వార్షికోత్సవాలు




గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక అమరావతి రోడ్ అన్నదాన సమాజం ఆడిటోరియం వేదికపై శనివారం గుంటూరు జిల్లా సంగీత కళాకారుల సంఘము12వ వార్షికోత్సవ వేడుకలు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు మద్దు వెంకటస్వామి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.వేడుకల్లో భాగంగా కన్నా కాన్సెప్ట్ స్కూల్స్ అధినేత “డాక్టర్ కన్నా మాస్టారు”, లలిత సంగీత గురువులు “ఏం.ఎస్.బాబుల”ను పురస్కారాల తో సత్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం నర్సరావుపేట ఏం. ఎస్. బృందంచే తెలుగు సినీ సంగీత విభావరి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు విశేషంగా పాల్గొని కళాకారులను ఆశీర్వదించాలని మద్దు వెంకటస్వామి కోరారు.

# సాగర్ నుంచి నీరు తీసుకోవడం ఆపాలి

**ఏపీ ప్రభుత్వానికి కేఆర్ఎంబీ లేఖ**



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి నీరు తీసుకోవడం ఆపాలని ఏపీ ప్రభుత్వాన్ని కృష్ణా బోర్డు (కేఆర్ఎంబీ) ఆదేశించింది. ఈ మేరకు ఏపీ జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శికి కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి లేఖ రాశారు. అక్టోబర్ నెల కోసం అడిగిన 5 టీఎంసీల నీటిలో ఇప్పటికే 5.01 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీ తర్వాత నీటి విడుదలపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి వినతి అందలేదని స్పష్టం చేశారు. అయితే కేఆర్ఎంబీ ఆదేశాలు ఏపీ ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకోలేదు. ఏపీ వైపు కుడి కాలువ నుంచి ఇంకా నీటి విడుదల కొనసాగుతోంది. మరో వైపు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద పోలీసు పహారా కొనసాగుతోంది. ముళ్లకంచెల నడుమ సాగర్ డ్యామ్‌పై పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఏపీ వైపు భారీగా పోలీసులు మోహరించారు. ఆ రాష్ట్రానికి చెందిన సుమారు 1200 మంది పోలీసులు అక్కడ ఉన్నారు. తెలంగాణ పోలీసులు కూడా అక్కడికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. కృష్ణా బోర్డు అధికారులు సాగర్ వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వివాదానికి కారణమేంటి? రాష్ట్ర విభజన సమయంలో కృష్ణా, గోదావరి నదీ బోర్డులు ఏర్పాటయ్యాయి. ఆ సమయంలో శ్రీశైలం జలాశయాన్ని ఆంధ్రప్రదేశ్, నాగార్జునసాగర్‌ను తెలంగాణ నిర్వహించాలనే నిర్ణయం వెలువడింది. ఈ నిర్ణయం సరిగా అమలు కాలేదు. శ్రీశైలం జలాశయంలో ఎడమ విద్యుత్తు కేంద్రం, తదితరాలను తెలంగాణ రాష్ట్రమే నిర్వహించుకుంటోంది. అటువైపు ఆంధ్రప్రదేశ్ అధికారులను రానివ్వడం లేదు. అదే సమయంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 26 గేట్లకు 13 గేట్లు ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉంటాయి. కుడి కాలువ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు కూడా తెలంగాణ అధికారులే విడుదల చేస్తున్నారు. గతంలో కృష్ణా బోర్డు ఆదేశాలు ఇచ్చినా నీళ్లు విడుదల చేయని సందర్భాలు ఉండేవి. తాజాగా ఇలాంటి సమస్యలేవీ తలెత్తలేదు. ఈ నెలలో సాగర్ కుడికాలువ నుంచి నీళ్లు విడుదల చేయాలని తెలంగాణ అధికారులకు ఆంధ్రప్రదేశ్ ఇండెంటు పంపిన దాఖలాలూ లేవు. నీటి విడుదలకు ఈ రెండు నెలల్లో ఎలాంటి ఇబ్బందులూ రాలేదు. ఉమ్మడి జలాశయాలను బోర్డుల పరిధిలోకి తీసుకురావాలని ఎప్పటి నుంచో ఆంధ్రప్రదేశ్ డిమాండు చేస్తోంది.

# ఘనంగా శ్రీ వరసిద్ధి వినాయక సహిత గౌరీ కేదారేశ్వర దేవాలయం శంకుస్థాపన



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: మాతృశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక నల్లపాడు రోడ్డులోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ఎదురు శ్రీ వరసిద్ధి వినాయక సహిత శ్రీ గౌరీ కేదారేశ్వర దేవాలయం శుక్రవారం “ధర్మ దేవత” బిరుదాంకితుకులు తాళ్లాయ పా లెం శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివ స్వామి వారి స్వహస్తాలతో శంకు స్థాపన మహోత్సవం భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. తొలుత ప్రధాన అర్చకులు కొండూరి మల్లికార్జు న శాస్త్రి నేతృత్వంలో వేద పండితులచే నడింపల్లి జానకీ శైలజ విజయప్రసాద్, చావవరపు అనంతలక్ష్మి గోపాల్ రెడ్డి దంపతులచే శాస్త్ర యుక్తంగా పూజలు, హోమాలు గావించారు. పశ్చిమ శాసనసభ్యులు మద్దాళి గిరిధర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పవిత్ర కార్తీక మాసంలో నూతన ఆలయ శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని,నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ శివస్వామి అను గ్రహ భాషణం చేస్తూ కార్తిక మాసం పార్వతి పర మేశ్వరులకు అత్యంత ప్రీతిపాత్రమని వరసిద్ధి వినాయక సహిత శ్రీ గౌరీ కేదారేశ్వర స్వామి వార్ల దేవస్థానం త్వరితగతిన పూర్తి చేసుకొని విశేష పుణ్యక్షేత్రంగా వర్ధిల్లుతుందని ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టీ నడింపల్లి విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ దేవాలయ%ా%తో పాటు గోశాల, వృద్ధుల ఆశ్రమం, వేద పాఠశాల వధాన్యుల సహకారంతో నిర్మించబోతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కోట సత్యనారాయణ, గూడూరు వెంకటేశ్వరరావు,గుండు సుబ్రహ్మణ్యం, కటకంశెట్టి కోటేశ్వరరావు, వణుకూరి సాంబిరెడ్డి నగర ప్రముఖులు భక్తులు అశేషంగా పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇళ్ళ స్థలాలు ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇళ్ల స్థలాల జీవో ద్వారా న్యాయం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు శుక్రవారం అమరావతిలో సజ్జలను కలిసి జర్నలిస్ట్ హౌసింగ్ జీవోలో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ జీవో పై జర్నలిస్టులు అభిప్రాయాలను ఆయనకు వివరించారు. సొసైటీ ప్రతినిధులు తీసుకువచ్చిన పలు అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఇటీవల కాలంలో జగనన్న ఇళ్ల పథకం ద్వారా సెంటు స్థలం పొందినవారు, గతంలో టిడ్కో ఇళ్లు గాని మరే ఇతర ప్రభుత్వ పథకంలో ఇంటి స్థలం లబ్ధి పొందిన జర్నలిస్టులు వాటిని తిరిగి ప్రభుత్వానికి సరెండర్ చేసే అవకాశాన్ని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తద్వారా జర్నలిస్ట్ హౌసింగ్ పథకానికి అర్హులుగా పరిగణించేలా చూస్తామని చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల జీవోకు ఎటువంటి న్యాయపరమైన చిక్కులు ఎదురవకుండా రూపొందించామని వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను పారదర్శకంగా అందించేందుకు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వాలు జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలలో ఎదురైన ఇబ్బందులు అన్నిటినీ పరిగణనలోనికి తీసుకొని జర్నలిస్టులకు మేలు జరిగేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వమే లే ఔట్ వేసి డెవలప్మెంట్ చేయడంతో పాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని అందుకయ్యే భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. గతంలో ఈ డవలప్మెంట్ ఖర్చు సొసైటీలు భరించేవని ఇప్పుడు అందులోనూ ప్రభుత్వ భాగస్వామ్యం వున్న విషయాన్ని గమనించాలని కోరారు. జిల్లాల వారీగా ప్రభుత్వ స్థలాలు గుర్తించి వీలైనంత త్వరగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని పేర్కొన్నారు. జిల్లా ఇంఛార్జి మంత్రి నేతృత్వంలో స్క్రూటినీ కమిటీ నియమిస్తామని, అందులో జర్నలిస్టులకి భాగస్వామ్యం కల్పిస్తామని ఆ కమిటీ నిర్ణయం మేరకే స్థలాల ఎంపిక వుంటుందని చెప్పారు. ఈ ఏడాది అక్రిడేషన్ లేని వారికి సీనియారిటీ ప్రాతిపదికన స్థలాలు కేటాయించే అంశం పరిశీలనలో ఉందని తెలిపారు. జర్నలిస్టులు సహకరించాలని కోరారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన వారిలో విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు కేజీ రాఘవేందర్ రెడ్డి, జి. జనార్ధన్ రావు, అధ్యక్షులు బి .రవికాంత్, ఉపాధ్యక్షుడు కొయిలాడ పరుశురాం, సహాయ కార్యదర్శిలు బందరు శివప్రసాద్, ముప్పిడి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీవి దగాకోరు హామీలు... కత్తెర



తాడికొండ మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ వారి లాగా కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు అడగమని చేసిన సంక్షేమం అభివృద్ధి గురించి వివరించి దమ్ము ధైర్యంతో ఓట్లు అడుగుతామని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ వెల్లడించారు ఫిరంగిపురం మండలం వేమవరంలో శుక్రవారం జరిగిన ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో పాల్గొన్నారు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి నవరత్నాల ద్వారా లబ్ధిని చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు విద్య వైద్యం వ్యవసాయానికి ప్రాధాన్యతను ఇచ్చి మేము సంక్షేమం అభివృద్ధి అందించితేనే ఓట్లు వేయమని అడుగుతున్నామని చెప్పారు మేలు చేకూర్చితేనే ఓట్లు వేయండి అని దమ్ము ధైర్యంతో చెప్పిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు చంద్రబాబు పాలనకు వైసీపీ పాలనకు ప్రజలు తేడాను గుర్తించాలన్నారు మధ్యవర్తి, అధికారుల ప్రమేయం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశామని చెప్పారు లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో గుర్తించి వారికి లబ్ధిని చేకూర్చామన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటిని జల్లెడ పట్టి అనారోగ్యంగా ఉన్న వారికి పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని గుర్తు చేశారు వేమవరం గ్రామపంచాయతీకి 23 కోట్ల రూపాయల నిధులు అందజేసినట్టు వెల్లడించారు ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్న ముఖ్యమంత్రిని తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు ఎన్నికల సమీపిస్తున్న వేళ జనసేన టిడిపి నాయకులు వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి అన్ని ఉచితంగా ఇస్తామని చెబుతారని వారిని నమ్మొద్దు అని కత్తెర సురేష్ కుమార్ సూచించారు డబుల్ ఎంట్రీ ఓటు తొలగిస్తే టిడిపి వారు గగ్గోలు పెడుతున్నారని ఇది నిబంధనలకు విరుద్ధమని అన్నారు ఈ సందర్భంగా సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం వద్ద తీరాన్ని తాకనున్న సూపర్ సైక్లోన్ ..!!



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. మరింత బలపడింది. అండమాన్ నికోబార్ ద్వీప సముదాయాల గగనతలంపై కేంద్రీకృతమైన ఈ వాయుగుండం క్రమంగా వచ్చే 24 గంటల వ్యవధిలో తుఫాన్‌గా మారుతుందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 2 లేదా 3వ తేదీ నాటికి తుఫాన్‌గా ఆవిర్భవిస్తుందని అంచనా వేసింది. క్రమంగా అండమాన్ నికోబార్ ద్వీపానికి పశ్చిమ- వాయవ్య దిశగా కదులుతుందని, 4వ తేదీ సాయంత్రానికి చెన్నై-మచిలీపట్నం మధ్య తీరాన్ని దాటుతుందని ఐఎండీ అంచనా వేసింది. ప్రస్తుతం ఈ వాయుగుండం చెన్నైకి ఆగ్నేయ దిశగా బంగాళాఖాతంలో 790 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, తమిళనాడు ఉత్తరప్రాంత జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని, బలమైన ఈదురుగాలులు వీస్తాయని చెన్నైలోని భారత వాతావరణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎస్ బాలచంద్రన్ తెలిపారు. తిరువళ్లూరు నుంచి మైలాడుదురై వరకు తుఫాన్ ప్రభావం ఉంటుందని అన్నారు. తిరువళ్లూరు, మైలాడుదురైకి ఆనుకుని ఉన్న రాయవేలూరు, తిరువణ్ణామలై, కాళ్లకురిచ్చి, కొడంగళ్లూర్‌లల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని బాలచంద్రన్ వివరించారు. తిరువళ్లూరు, చెన్నై, కాంచీపురం, రాణిపేట, రాయవేలూరు, చెంగల్‌పట్టుల్లో భారీ వర్షాలు పడతాయని, అప్రమత్తంగా ఉండాలంటూ రాష్ర ప్రభుత్వానికి సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. తుఫాన్ తీరానికి సమీపించిన సమయంలో 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని బాలచంద్రన్ తెలిపారు. 2వ తేదీ నుంచి తదుపరి ఆదేశాలు వెలువడేంత వరకూ మత్స్యకారులెవరూ సముద్రంలో చేపలవేటకు వెళ్లకూడదని ఆదేశించినట్లు ఆయన వివరించారు.

# జర్నలిస్టులకు అతిత్వరలో ఇళ్ళ స్థలాలు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయిం చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఎంతో కాలం గా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అతి త్వరలోనే జర్నలిస్టుల కల కార్యరూపం దాల్చుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య స్పష్టం చేశారు. గుంటూరు నగరంలోని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కార్యాలయంలో శుక్రవారం నూతనంగా ఏర్పాటైన పొన్నూరు వర్కింగ్ జర్నలిస్ట్ అసోసి యేషన్ సభ్యులు ఎమ్మెల్యే రోశయ్య ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన ంగా ఏర్పడిన కార్యవర్గానికి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఈ సందర్భంగా శుభాకాంక్షలను తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పొన్నూరు నియోజకవర్గంలో జర్న లిస్టులకు నివేశ స్థలాలు అందని ద్రాక్ష పండు మాదిరిగా ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు. అతి త్వరలోనే పట్టాల పంపిణీ ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరుగు తుందని ఈ ప్రయత్నానికి జర్నలిస్టులు కూడా తమవంతు ప్రయత్నం, సహకారం అందించాలని సూచించారు. ఈ నాలుగున్నరేళ్ళలో ఒక్క పొన్నూ రు పట్టణంలోనే నలుగురు జర్నలిస్టు మిత్రులు హఠాన్మరణానికి గురికావటం దురుదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జర్నలి స్టులకు నూతన సంవత్సరం నాడు తన సొంత నగదుతో ఇన్సూరెన్స్ చేయిస్తున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టు సోదరులు పలుమార్లు తనను ప్రెస్ క్లబ్ కావాలని కోరిన నేపథ్యంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కూడా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారిహామీనిచ్చారు. నూతనంగా ఏర్పడిన కార్యవర్గానికి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఈ సందర్భంగా శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం జర్నలిస్టు అసోసియేషన్ సభ్యులు, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కొంత సమయం ముచ్చటించుకున్నారు.

# గుంటూరులో సి.కృష్ణయ్య చెట్టి గ్రూప్ ఆఫ్ జ్యువెలరీ ఆభరణాల ప్రదర్శన



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆభరణాల వ్యాపారి నుండి రాజకుటుంబాల వరకు, గుంటూరుకు అసాధారణమైన నైపుణ్యం మరియు డిజైన్లను అంద జేస్తున్న 155 సంవత్సరాల సి కృష్ణయ్య చెట్టి గ్రూప్ ఆఫ్ జ్యువెలర్స్ గుంటూరులోని క్యాపిటల్ హెూటల్ లో డిసెంబర్ 1 నుండి 3వ తేదీ వరకు ప్రత్యేకమైన ఆభరణాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ఆభరణాల ప్రదర్శనను నంబూరు వసంత కుమారి, మద్దాలి పూర్ణిమ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు నగర మహిళామణుల కోసం 155 సంవత్సరాల చరిత్ర కలిగిన సి. కృష్ణయ్య చెట్టి గ్రూప్ ఆఫ్ జువెలర్స్ గుంటూరులోని తమ ఖాతాదారుల కోసం ప్రత్యేకంగా దిద్దిన అత్యంత ఆకర్షణమైనా ఆభరణాలతో మూడు రోజులపాటు ప్రత్యేక ఆభరణాల విక్రయాన్ని గుంటూర్ క్యాపిటల్ హెూటల్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ఎగ్జిబిషన్ నందు వెండిపై 2%, బంగారం పై 4%, డైమండ్స్ పై 6%, 18.69 లక్షలు విలువైన డైమండ్స్ మీద 9% తగ్గింపు అందిస్తున్నట్లు తెలిపారు. సాంప్రదాయ మరియు సమకాలీన క్రియేషన్స్ యొక్క విలక్షణమైన కలెక్షన్ తో అసాధారణమైన ఆభరణాల ప్రదర్శనలు గుంటూరు నగర ప్రజలకు అందించేందుకు ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలియజేశారు. సి కృష్ణయ్య చెట్టి గ్రూప్ ఆఫ్ జ్యువెలర్స్ నుండి వచ్చిన ఆభరణాల కలెక్షన్ చక్కటి వజ్రాలతో పాటుగా, సిట్రైన్, ముత్యాలు, అమేథిస్, కెంపులు వంటి అరుదైన రత్నాలతో అలంకారమైన డిజైన్లతో చక్కదనం మరియు సృజనాత్మకతతో రూపొందించిన అద్భుతమైన చిక్ ఆభరణాలతో అద్భుతమైన రీతిలో ఉండే ఆభరణాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు. గుంటూరు నగర ప్రజలందరూ ఈ ఆభరణాల ప్రదర్శన సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పెండింగ్ లో ఉన్న ఓటరు క్లైములు వెంటనే పరిష్కరించాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 కు సంబంధించి అందించిన క్లెయిమ్ లు 15 రోజుల లక్ష్యంగా పెట్టుకొని పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఈఆర్వోలు, ఏఈఆర్వోలను జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి , డీఆర్ఓ కె.చంద్ర శేఖర రావు తో కలసి స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై ఈఆర్ఓ లు , ఏఈఆర్ఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఫారం 6, 7 మరియు 8 లకు సంబంధించి క్లెమ్స్ వెరిఫికేషన్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఇంటింటికి ఓటరు కార్డులను బీఎల్వోలు వెరిఫికేషన్ చేస్తున్న విధానంపై నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలోను స్వయంగా పరిశీలించాలన్నారు. ఓటరు కార్డు వెరిఫికేషన్ కు వెళ్లినప్పుడు బీఎల్వోలు ఆ ఇంటిలోని కుటుంబ సభ్యుల ఓటరు కార్డులకు సంబంధించి అన్ని విషయాలను నిర్దేశిత మార్గదర్శ కాల ప్రకారం పరిశీలించి వివరాలు నమోదు చేసేలా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నా రు. రాజకీయ పార్టీలు ఓటర్లజాబితా పై తెలిపిన అభ్యంతరాలు, ఇతర పిర్యాదులపై ఎప్పటికప్పుడు విచారణ చేసి ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫార్మేట్ లో ఐదు రోజుల్లో వివరాలు రాజకీయ పార్టీలకు అందించటంతో పాటు, తీసుకున్న చర్యలపైన నివేదిక అందించాలన్నారు. పది మంది ఓటర్లు కలిగి వున్న ప్రతి ఇంటిని ఏఈఆర్వోలు తప్పని సరిగా తనిఖీ చేయాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమి షన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబి తాలో తమ పేర్లను పరిశీలించుకోవడానికి క్లెయి మ్స్, అబ్జెక్షన్స్ తెలపడానికి డిసెంబర్ 2 మరియు 3 తేదీలలో రెండు రోజులపాటు స్పెషల్ క్యాంపెయిన్ డేను నిర్వహించడం జరుగుతుందని, బిఎల్ఓలు తప్పని సరిగా పోలింగ్ స్టేషన్లలో సంబంధిత ఫారాలు, రిజిస్టర్లతో ప్రజలకు అందుబాటులో వుండాలని ఆదేశించడం జరిగింది. ఓటరు జాబితాలో తమ పేరు గాని, కుటుంబ సభ్యుల పేరు గాని లేని పక్షంలో ఫారం 6 ను సమర్పించాలని, ఇంటి నెంబర్‌లో కుటుంబానికి సంబంధం లేని వ్యక్తుల పేర్లు వుంటే వాటి తొలగింపు కోసం ఫారం 7 ను సమర్పించా లని, కుటుంబ సభ్యుల పేర్లు వేరు వేరు పోలింగ్ బూత్ లలో వుంటే ఫారం 8ను సమర్పించాల్సి వుంటుందన్నారు. రాజకీయ పార్టీల నుండి వచ్చిన ఫిర్యాదులకు ఐదు రోజుల లోపల సమాధానం ఇవ్వాలని , సక్ర మమైన ఓటర్ల జాబితా తయారీలో ఓటరు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. బిఎల్ఓ లు నిర్వహించే రిజిస్టర్లు తప్పక తనిఖీ చేయాలని, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించేలా ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు చూడా లన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శ కాల ప్రకారం ఎస్ఎస్ఆర్ 2024 కు సంబంధించి అన్ని కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు జరిగేలా నిరంతరం పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఈఆర్వోలు నగరపాలక సంస్థ అదనపుకమిషనర్ కె లక్ష్మీ శివజ్యోతి, ఆర్డీవో పి. శ్రీఖర్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఏఈఆర్వో లు మల్లేశ్వరి, ఫణీంద్ర బాబు, శ్రీకాంత్, నగేష్, రాం ప్రసాదు, నాగిరెడ్డి, శిరీష , పద్మనాభుడు, నాసరయ్య, సాంబశివరావు, గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్లు వెంకట కృష్ణయ్య , బి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## క్రీడాకారుల ప్రోత్సాహానికి 'ఆడుదాం ఆంధ్ర'



రెంటచింతల, మేజర్‌న్యూస్: భారత్ లో ప్రాచీన చరిత్ర ఉన్న యోగాసనాలకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ గుర్తింపునిచ్చి యోగాసనాలను అధికారిక పోటీ క్రీడగా పరిగణించిన క్రమంలో రెంటచింతల కస్తూర్బా పాఠశాల బాలిక జాతీయ యోగా జట్టుకు అండర్ 14 నుంచి ఏపీ నుండి ఎంపికైంది. ఈ సందర్భంగా మండల పరిధిలోని మిట్టగుడిపాడు సమీపంలోని కస్తూర్బా పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి,ఎంపీడీవో మహాలక్ష్మి పాల్గొని జట్టుకు ఎంపికైన ఎనిమిదో తరగతి విద్యార్థిని చందును వారిరువురూ అభినందించి మాట్లాడారు. గెలుపును లక్ష్యంగా చేసుకోవాలి తప్ప ఓటమికి కృంగిపోకూడదన్నారు.గెలవకపోవడం ఓటమి కాదని,తిరిగి ప్రయత్నించకపోవడమే ఓటమి అని విద్యార్థులకు వారు ఈ సందర్భంగా సూచించారు.అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడంతో పాటు,ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తోందని,అందులో భాగంగా యువతలో క్రీడా స్ఫూర్తి నింపడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్ర పేరుతో తొలిసారిగా రాష్ట్రవ్యాప్తంగా క్రీడా కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు 51 రోజులు పాటు ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాలు నిర్వహించబడతాయన్నారు.పోటీల నిర్వహణ కోసం పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలను కమిటీలుగా ప్రభుత్వం నియమించిందన్నారు.కార్యక్రమంలో గ్రామ ఇంచార్జ్ సర్పంచ్ గొట్టం వెంకటేశ్వరరెడ్డి,పాఠశాల ప్రిన్సిపల్ జయంతి, వ్యాయామ ఉపాధ్యాయిని కళ్యాణి, పలువురు సచివాలయ సిబ్బంది, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అన్నప్రాసన లో పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ మండలంలోని జాలాది గ్రామ మాజీ సర్పంచ్ అల్లు వీర రాఘవయ్య చౌదరి మనమడు అన్నప్రాసన కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. బాబును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మ జాలాది గ్రామం అన్నారు. ఇప్పుడు వైసీపీలో కూడా అదే సాంప్రదాయం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పార్టీ నాయకులు చల్లా యగ్నేశ్వర్ రెడ్డి, గంటా మురళి, మానుకొండ శ్రీనివాసరావు, ముద్దన రామయ్య, మానుకొండ విజయభాస్కర్ రెడ్డి, బొల్లినేని మదన్ మోహన్ రావు, వడ్డేవల్లి స్వాములు, దోప్పలపూడి హరిబాబు, తదితరులు వున్నారు.

## పరస వద్ద ఇసుక ట్రాక్టర్ బోల్తా



పెదకూరపాడు మేజర్ న్యూస్ : పెదకూరపాడు మండల పరిధిలోని పరస గ్రామములో ఇసుక ట్రాక్టర్ పల్టీ కొట్టిన సంఘటన శుక్రవారం ఉదయం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అమరావతి వైపు నుంచి అతివేగంతో వస్తున్న నెంబర్ ప్లేట్ లేని ఇసుక ట్రాక్టర్ యూటర్న్ లో పల్టీ కొట్టిందని తెలిపారు. ఎటువంటి ప్రాణ నష్టం కలగలేదని స్థానికులు తెలిపారు. రోడ్డుకు అడ్డంగా ఫల్టీ కొట్టిన ఇసుక ట్రాక్టర్ను తొలగించేందుకు స్థానికులు సహకరించారు.

## రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన "జగన్" మాజీ మంత్రి "కన్నా"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, నేడు మూడు రోజుల పేరుతో ప్రజలను భయభ్రాంతు లకు గురి చేస్తున్నాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆరోపిం చారు. పట్టణంలోని 16వ వార్డులో "బాబు షూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ" కార్యక్ర మం గురువారం రాత్రి నిర్వహించారు. మాజీ మంత్రి "కన్నా" ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. చంద్రబాబుని గెలిపిద్దాం... భవిష్యత్తుని కాపాడుకుందాం.. అంటూ వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి "మినీ మేనిఫెస్టో లోని" అంశాలను ప్రజలకు వివరించి, వాటికి సంబంధించిన కరపత్రాలను కన్నా లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ వైస్ -చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు (బాబు), వార్డు కౌన్సిలర్ కంభంపాటి అబ్రహం, రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు కటకం రామకృష్ణ, వార్డు అధ్యక్షులు తాళ్లూరి ప్రేమ్ కుమార్, వార్డు బూత్ కన్వీనర్ నల్లూరి కిరణ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు నాగరాజు, సత్తనపల్లి నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు బొక్క సంగీతరావు, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి బొజ్జ కాంతారావు, నియోజకవర్గ ఎస్సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిలుక నరేష్, పట్టణ, నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లకు,కౌన్సిలర్లకు, నాయకులకు కన్నా లక్ష్మీనారాయణ ఒక సూచన చేశారు. డిసెంబర్ 2వ తేదీ శనివారం, 3వ తేదీ ఆదివా రాలలో సత్తెనపల్లి నియోజ కవర్గంలోని 274 పోలింగ్ కేంద్రాలలో ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5 గం. వరకు బూత్ లెవెల్ ఆఫీసర్ ( బి ఎల్ ఓ)లు అందుబాటులో ఉంటారని, కావున అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించు కొని ఓటర్ లిస్టులలో ఏమైనా అభ్యంతరాలు , కొత్తగా ఓటర్లను చేర్పించడం, చనిపోయిన వారి ఓట్లను తీసివేయటం, ఒకే వ్యక్తికి రెండు కంటే ఎక్కువ ఓట్లు కలిగి ఉండడం తదితర అంశాలను ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్లి ఆయా బూత్ ల పరిధిలోని సమస్యలను పరిష్కరించవలసిందిగా ఆయన కోరారు.

## భారత ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పది




మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే భారత ప్రజాస్వామ్య వ్యవస్థ చాలా గొప్పదని మాచర్ల ఎమ్మార్వో షేక్ మహమ్మద్ హుస్సేన్, కమిషనర్ ఇవి రమణబాబు అన్నారు. పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం మరియు సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ మరియు ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్ అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్వో షేక్ మహమ్మద్ హుస్సేన్, కమిషనర్ రమణబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమర్కొండారెడ్డి, కళాశాల డైరెక్టర్ ఎం మహేశ్వర్ రెడ్డి, అధ్యాపకులు జీ వెంకటేష్, గురవయ్య, రాణి, ప్రసన్న, దుర్గ, పవనేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పెద్దకాపు ఏసుబాబు కన్నుమూత



నాదెండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని సాతులూరులో తెదేపా నాయకుడు, పెద్దకాపు గొట్టిపాటి ఏసుబాబు (67) మృతి చెందారు. ఆరు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు.. నరసరావుపేట ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. శనివారం స్వగ్రామం సాతులూరులో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు భార్య మాజీ సర్పంచి లక్ష్మీదేవి తెలిపారు.

## ఎయిడ్స్ పట్ల అవగాహన



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని మండల న్యాయ సేవ కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో పట్టణంలోని గౌడ కాలనీ ఆరోగ్య కేంద్రం నందు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది జి వెంకటేశ్వర్లు పాల్గొని ఎయిడ్స్ బారిన పడినవారు అధైర్య పడకుండా ఉండాలని, ప్రస్తుతం ఉన్న మెరుగైన వైద్య సదుపాయాలతో జీవిత కాలం జీవించవచ్చని తెలిపారు. వైద్య సిబ్బంది ఎయిడ్స్ బాధితుల పట్ల బాధ్యతగా వ్యవహరించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యండపల్లి శ్రీహరి, నరసింహారెడ్డి, మండల న్యాయ సేవ కమిటీ సభ్యులు మెట్టు గోవిందరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు పాపిరెడ్డి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పిలుపు లో పాల్గొన్న డీఎఫ్ఒ రామచంద్రరావు




వినుకొండ, మేజర్‌న్యూస్: ప్రకృతి పిలుపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెంకుపాలెం నకు సమీపంలో నగరవన యోజన స్కీం కింద అనుమతి లభించిన వినుకొండ నగరవనం ప్రదేశంలో చెత్తను ఏరి శుభ్రపరచడం జరిగింద నీ రేంజర్ సయ్యద్ హుస్సేన్ హుస్సేన్ తెలిపారు. కార్యక్ర మానికి పల్నాడు జిల్లా అటవీ శాఖ అధికారి ఎన్ రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొనగా,ఆయన పర్యవేక్షణలో విజయవంతం అయ్యిందని తెలిపారు. కార్యక్రమం లో వినుకొండ రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో బొల్లా



బొల్లాపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని పేరూరిపాడు గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం లో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు..ముందుగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా గ్రామ సచివాలయం కు 1221 మంది లబ్ధిదారులకు , 21.63 కోట్ల రూపాయలు సంక్షేమం, అభివృద్ధి రూపంలో లబ్ధిదారులకు అందాయని, చూపుతున్న బోర్డు ను ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే అనే కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామం లో ఏర్పాటు చేసిన వైయస్ కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల రూపంలో ఎలాంటి దలారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి సంక్షేమ రూపంలో లబ్ధి చేకూర్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. అలాగే మన ప్రభుత్వంలో మన పేరూరిపాడు గ్రామ సచివాలయం పరిధిలో 1221 మంది లబ్ధిదారులకు , 21.63 కోట్ల రూపాయలు సంక్షేమం ద్వారా, అభివృద్ధి ద్వారా ఇవ్వగలిగామని తెలిపారు. ఇలాంటి సంక్షేమ పాలనా ఎన్నడూ కనివిని ఎరగమని అన్నారు. రానున్న రోజుల్లో కూడా మన భవిష్యత్ మన ప్రాంత అభివృద్ది జరగాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ని చేసుకోవాలని తెలిపారు. అలాగే మన ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాకు మీ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.. కార్యక్రమంలో శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తో పాటుగా నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు..










## కేసుల పెడుతున్నా మానని బయట తాగుడు

తెనాలి, మేజర్ న్యూస్ : దాదాపు ప్రతిరోజు పోలీసులు బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై కౌన్సిలింగ్ /కేసుల పెట్టినా ఆరు బయటండే" కిక్కే" వేరన్నట్లు బయట మందు త్రాగి సామాన్యలకు ఇబ్బందులను ఇక్కట్లపాలు చేస్తున్నారు. శుక్రవారం సోమసుందరపాలెంలో త్రాగి ఆ బాటిళ్ళను పగులగొట్టుతున్నారనే ఫిర్యాదుపై తాలూక పోలీసుల వెళ్తె బహిరంగ మద్యపానం చేస్తున్న 4 గురిపై కేసు నమేదు చేయటమైనదని తాలూక SI వేంకటేశ్వర్లు తెలిపారు,




## ఉండవల్లిలో బాబును కలిసిన మన్నవ

గుంటూరు, మేజర్ న్యూస్ : తిరుమలలో శ్రీవారి దర్శనం పూర్తి చేసుకొని ఉండవల్లి నివాసానికి చేరుకున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ని వారి నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ , పలువురు తెదేపా నాయకులు..



## తూనికలు కొలతల్లో అవగాహనుండాలి



తెనాలి, మేజర్ న్యూస్ : తూనికల కొలతల విషయంలో అందరికి అవగాన కల్పించాలని తెనాలి డివిజనల్ డెవలప్మెంట్ అధికారిణి పద్మావతి అన్నారు . శుక్రవారం కొత్తపేటలోని తెనాలి రామ కృష్ణకవి కళాక్షేత్రంలో సచివాలయ ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పా టు చేసిన సమావేశంలో లీగల్ మెట్రా లజీ శాఖ సిబ్బంది పరిమతంగా ఉండటం తో సచివాలయాలలోని ఇంజనీ రింగ్ సిబ్బందికి లీగల్ మెట్రాలజీ విభాగపు విధులు నర్వర్తించాలని అందు కోసం వారు తమ పరిధిలోని దుకాణాలకు వెళ్ళి రిజిస్ట్రేషన్లు చేయిం చాలని అందుకు త్వరలో యాప్ ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి సునీల్ రాజు తెనాలి అధికారి శాయి పాల్గొన్నారు.



## రెడ్డి కార్తిక వన సమారధనను జయప్రదం చేయండి: శివారెడ్డి



వినుకొండ మేజర్ న్యూస్: నియోజకవర్గ శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి 9వ రెడ్డి కార్తిక వన సమారధనను జయప్రదం చేయాలని వినుకొండ యోగి వేమారెడ్డి సేవాసమితి అధ్యక్షులు ఆరే శివ రెడ్డి పిలుపునిచ్చారు. వినుకొండ వెల్లటూరు రోడ్డు లోని యోగి వేమారెడ్డి సేవా సమితి భవన్ ఆవరణలో ఇనెల 3వ తేదీ ఆదివారం 9వ కార్తీక వన సమారాధనను నిర్వహిస్తున్నా మన్నారు. మహిళలతో కోలాటం మరియు మహిళలకు మ్యూజికల్ చైర్స్ అలానే డాక్టర్ యమునా రెడ్డి ఎంబిబిఎస్ ఎంఎస్ ఈఎన్టి స్పెషలిస్ట్ చెవి ముక్కు గొంతు ఉచితంగా పరీక్షలు నిర్వహించబడును. ఈ కార్తిక సమారా ధనకు రెడ్డి వర్గీయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి ఉచిత రవాణా సౌకర్యం సైతం కనిపించినట్లు వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో మొదట కార్తిక వన సమారాధన సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సమావేశంలో సంఘ సెక్రటరీ సుధాకర్ రెడ్డి. ట్రెజరర్ రామిరెడ్డి ఎడ్యుకేషన్ ట్రస్టు కన్వీనర్ చెన్నకేశవరెడ్డి. సంఘ పెద్దలు గంధం బాలిరెడ్డి. కొత్త కృష్ణారెడ్డి. తదితర సంఘ సభ్యులు.

## ది పిటిడి వైయస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు రాష్ట్ర గుర్తింపు



వినుకొండ మేజర్ న్యూస్ : ది పిటిడి వైయస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రిజిస్టర్ నెంబర్ 46/2020 ఏపీ పి.టి.డిలోని సంఘానికి రాష్ట్ర గుర్తింపును ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా వైయస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా భద్రయ్య కు అందజేసిన శుభ సందర్భంగా ఆర్టిసి డిపోలో శుక్రవారం అసోసియేషన్ గౌరవ అధ్యక్షు రాలు అయిన మున్సిపల్ కౌన్సిలర్ షకీలా డిపో మేనేజర్ బాణావత్ కోటేశ్వర నాయక్ కు గుర్తింపు పత్రాన్ని ఇచ్చి పిటిడి వైయస్సార్ అసోసియేషన్ కమిటీని పరిచయం చేశారు. అనంతరం మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకు న్నారు. ఈ కార్యక్రమానికి వినుకొండ వైఎస్ఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దుబ్బల నాగరాజు కుమార్, కార్యదర్శి ఇనగంటి ఆంజనేయులు, ఎస్.కె ముజీర్, వై శేషయ్య, మరియన్న, ఎం.ఈ. కొండలు, కోటిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బాబు, అంకయ్య, వెంకటరెడ్డి, సుందర రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్‌జికేసీలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

వినుకొండ మేజర్ న్యూస్: ఎస్ జి కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రధాన ఆచార్యులు డాక్టర్ కే శ్రీనివాసరావు తెలియజేశారు ఇందులో భాగంగా కళాశాల ప్రాంగణం నుండి మార్కాపురం రోడ్ లోని చెక్ పోస్ట్ సెంటర్ వరకు కళాశాల విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ చేసి మానవహారం గా ఏర్పడ్డారు ప్రజలకు పాదాచారులకు ఎయిడ్స్ దినోత్సవం పట్ల అవగాహన కల్పించారు తర్వాత కళాశాలలో జరిగిన కార్యక్రమాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ కే శ్రీనివాసరావు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి అంజయ్య ఆర్ ఆర్ సి కోఆర్డినేటర్ బి ఆర్ కె కిషోర్ అధ్యాపకులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



# అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షలు

పెదకూరపాడు మేజర్‌న్యూస్: భవిష్యత్తు తరాల కోసం అగ్రిగోల్డ్ కంపెనీలో పొదుపు కట్టుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏకైక లక్ష్యంతో అగ్రిగోల్డ్ సంస్థను నమ్మితే మోసపూరితమైన అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం బోర్డు తిప్పడంతో గమ్యం తెలియని అగ్రిగోల్డ్ బాధితులకు తోడుగా నిలిచిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా వ్యవహరిస్తూ దేశంలో అగ్రిగోల్డ్ యాజమాన్యం ప్రజల వద్ద నుండి సొమ్మును దోపిడీ చేసిన వారిపై శక్తి వంచన లేకుండ సమర శంఖం మోగిస్తూ నైతిక ధైర్యాన్నిచ్చి ఉద్యమాలు కొనసాగిస్తున్న తరుణంలో అప్పటి ప్రతిపక్ష హోదాలో ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరు నెలల్లో అధికారాన్ని చేపట్టుతున్న నేను వారం రోజుల్లో అగ్రిగోల్డ్ తో నష్టపోయిన డిపాజిట్ దారులందరికి వడ్డీతో సహా చెల్లిస్తానని హామీ నమ్మబలికి అధికారంలోకొచ్చి ఐదు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇచ్చిన వాగ్దానాన్ని విస్మరించిన ప్రభుత్వ విధానాల్ని ఎండగడుతూ



అగ్రిగోల్డ్‌తో మోసపోయిన బాదితులకు చివరి పైస వచ్చేంతవరకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల నాలుగో తేదీ నుండి 11వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షలు నిర్వహించనున్నట్లు అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గుంటూరు జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్ తెలిపారు మండల కేంద్రమైన అమరా వతిలోనే సిపిఐ కార్యాలయంలో అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సమావేశానికి అసోసియేషన్ నాయకురాలు జగదీశ్వరి అగస్టిన్ మాట్లాడుతూ మోసపోయిన బాదితులకు న్యాయం జరిగేందుకు అమరావతిలో ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం ఒటిగంటకు అసోసియేషన్ ఆధ్వర్యం లో సత్యాగ్రహదీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# నేడు సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుపై కేంద్రం జల సంఘం సమీక్ష





నేటి దినపత్రిక సూర్య పల్నాడు బ్యూరో

నాగార్జునసాగర్ కృష్ణా జలాల విషయంలో రెండు రోజులకు కొనసాగుతున్న హైడ్రామాకు కేంద్రం నేడు సమీక్షించనుంది. కేంద్ర జల సంఘం ప్రవేశపెట్టిన కృష్ణాజిల్లాలో బోర్డు ఆంధ్ర తెలంగాణ మధ్య సఖ్యతను కుదురుచలేక పోయింది. ఇప్పటికీ 9 సంవత్సరాలుగా అనేక మార్లు సమావేశాలు నిర్వహించిన సమస్య ఒక కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వర్షాలు సక్రమంగా లేకపోవడంతో జల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య వివాదం రాసుకుంది. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నీటి కేటాయింపులకు అనుగుణంగా ఎవరికి వారు నీటిని తీసుకోవాల్సి ఉన్న నేపథ్యంలో తెలంగాణ పదేపదే అడ్డు చెబుతోందని ఆంధ్ర ప్రదేశ్ ఆరోపిస్తుంది. ప్రతి నీటి బొట్టు మా కనుగుణంగా మాకు కేటాయించిన వాటిలోని తీసుకుంటున్నామని ఇందులో ఎక్స్ట్రా ఏమి తీసుకోవడం లేదని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చెపుతున్నప్పటికీ తెలంగాణ ఆటంకాలు చెప్తూనే ఉంది. ఈ క్రమంలో సాగునీటి విషయం ఎలా ఉన్నా తాగునీటి కోసం నీటి విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ భావించిన నేపథ్యంలో 30వ తేదీన తాగునీటి కోసం 2000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తామని మంత్రి అంబటి రాంబాబు తెలియ జేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టు మీదకి ఎవరు వెళ్లకుండా అడ్డంకులు సృష్టించింది. దీంతో తమ వాటా నీటిని వాడకుండా అడ్డంకులు సృష్టిం చిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు అర్ధరాత్రి వెళ్లి నీటి విడుదల కోసం ప్రయత్నించారు. దీంతో హైడ్రామా నెలకొంది. ఒకటో తేదీన రెండు రాష్ట్రాల పోలీసులు అప్రమత్తమై ఎవరికి వారు మోహరించారు. ఇది గమనించిన కేంద్ర ప్రభుత్వం జల సంఘంతో చెప్పి సమావేశం ఏర్పాటు చేయా లని ఆదేశించింది. నేడు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించా లని కేంద్ర జల సంఘం నిర్ణయించింది. ఇందులో భాగంగా శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో కూడా మాట్లాడాలని కూడా మాట్లాడాలని కేంద్ర జల సంఘం స్పష్టం చేసింది.

# శాలివాహన, కుమ్మర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన

చిలకలూరిపేట, మేజర్ న్యూస్: నియోజకవర్గ శాలివాహన, కుమ్మర ప్రజాపతి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 3 ఆదివారం పట్టణంలోని విజ్ఞాన విహార్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో కార్తీక వన సమారాధన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు నిడమానూరు హనుమంతరావు తెలిపారు. శుక్రవారం నరసరావుపేట సెంటర్ లో ఉన్న సంఘ కార్యాలయంలో సంఘ నాయకులతో కలసి ఏర్పాటుచేసిన విలేకర్ల సమావే శంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా క్రమం తప్పకుండా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవం నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ ,ఏపీ కుమ్మరి, శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలాపురం వెంకయ్య, సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కర శ్రీనివాస్, ఏపీ కుమ్మర, శాలివాహన సంఘ కార్పొరేషన్ చైర్మన్ మండెపూడి పురుషోత్తం, తాడికొండ సీఐ గన్నవరపు శ్రీనివాస్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. శాలివాహన సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా ఈ మహోత్సవానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభ మౌతుందని, ఈ సందర్భంగా పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి వై రామకృష్ణ, కోశాధికారి పి నాగరాజు, సంఘ గౌరవ అధ్యక్షుడు మురికిపూడి నాగ బాబు, నాయకులు నాం పల్లి వీరనారాయణ, వినుకొండ అక్కయ్య, నాంపల్లి రమేష్ బాబు, కంబంపాటి ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

